Reg. No. M. 3152.

# జమీన్ రైతు


## "ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots
ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

| | | |
|---|---|---|
| సంపుటం 4<br>సంచిక 27 | నెల్లూరు - 13-9-35 - శుక్రవారము | సం॥ చందా 4-0-0. |

మొదటి ఆంధ్రరాష్ట్ర యానాది మహాసభ.

తే 31-3-1935 ది నెల్లూరు.



# కవి - కర్షకుడు.

(వారపరెడ్డి రామిరెడ్డిగారు)

సీ॥ భక్తిప్రపూర్ణులై పరవశంబుననుందు దేవతారాజుల దివ్యకథలు
వినినంత రక్తంబు వేడిమొత్తించెడు వీర చిన్నపరెడ్డి ధీరచరిత
తలచినంతనె గుండె దడదడలాడించు బొబ్బిలివీర బెబ్బులుల గాథ
అనుకొన్నయంతనే ప్రణయంబుపొంగు చల్ మోహానరంగడి ముద్దుపాట
కలువు తీసెడు పల్లెతల్ వలపులొలుక
చిక్కని గళంబులెత్తి యచేతనములె
పరవశముజెంది పోవంగ బాడుచుండ
వినుచు నెన లేనియానందమనుభవింతె.
ధన్యుడవునీవె కర్షకా ధరణియందు.

౨. కర్షకుడు

ఔర విచిత్రమయ్యె తమరాడిన మాటలు విన్ననాకు నా
కోరిన సౌఖ్యజాలములు గూరెకి రోజులునాడెపోయె న
న్నా! "రవిగాంచజాలనిది యాకవిగాంచు" నటన్నపల్కునే
డీరహి రిక్తమాయెనె గ్రహింపగలేవె మదీయదుస్థితుల్।

౩

నిద్దెల మేడలన్ వలపునింపెడు పూవులతోట బంగరుం
గద్దియ గూరుచుండి తమకంబున భావ జగంబులందు నీ
విద్దెలప్రేమ సౌధములజెంది విహారముచేయు నీకు నీ
కొద్ది కృషీవలుం గుబుకులోను, దలంపగ దీనులోకవీ!

౪

పన్నుల చింతలావయిని పైయధికారుల దాడికొంత సం
పన్నుల అప్పుబాధ లటుపై వ్యవసాయపుఖర్చు వంతలా
పన్నుని జేసినైచు గృహభారము జీవితమే భరంబుగా
నున్న నికృష్టహాలికునకున్ సుఖమున్నదె యీదినాలలో

౫

విందునకొన్నిమార్లు సరవిన్ మిముబోంట్లు వచింపుచుండ నా
నంద మటన్నమాట యది నాకగుపించదు నెత్రుచెమ్మటల్
జిందగ జేయుచుంటి లవలేశమునన్ లభియింపలేదు యా
క్రందనమే మిగిల్చెడినికన్ ఫలమంతయు సోమరుల్దినన్

౬

ఓరుప నెడి మందు నుగ్గుపాలనుగల్పి పెట్టినారు మాదు పెద్దవారు
యింతకాలమోర్చితింక నోర్వగజాల నేనుగూడ ధరణిమానవుడనె

౭

బడుగై చిక్కి కృశించి శ్యామల ప్రోవైయున్న నాదేహమీ
జడము ల్గాంచియె దుఃఖభారమున నశ్రాంతంబు గుందున్ కవీ!
తడి సేయందగదొక్కొ నీ కలము చింతాకంత నాయశ్రులన్
పుడమిన్ రాజుల ప్రేమవెల్లులకె నీప్రొద్దెల్ల వెచ్చించెదే

౮

మాఫలితమెల్లపీల్చిన మదముచేత
నెవ్వతో యొక్కపడతిపై నెన్నరాని
వలపు వెల్లివిబడి మెత్తపాన్పులందు
విరహ శైత్యోపచారాల వేగుచుండు
రాజులకథలె దుఃఖవర్ణనలుగాని

౧౦

అగ్గినేకరగించెడునట్టి యెండ
సోలిపడుమెడ్లగాంచి దిగాలు పడుచు
మక్కిగడ్డల కాళ్ళనెత్తురులు గ్రమ్మ
ఓర్పుతోసహాతగా కృషినొనరజేయు
హాలికుల కష్టకథలు భావ్యములుగావొ

౧౧

ఉసుకుదుమ్ములబాట వడిబొబ్బలెత్తంగ హాలికురాడ్రొంటినట్టి శ్రమకు
శ్రీమంతుకాంతకు చిగురులై పాదాలు బంగారుపారాణి పసరహించె
నెత్తినెత్తను మోము నిండచెమట బిందువులతో కృషికసతులోర్చు శ్రమకు
అరాసకన్నెల కందమైగళముల ముత్యాలసరములు మురనునించె
ఎండవానలకోర్చుమా యింతశ్రమకు
గూరుఫలితంబు కొల్లగొన్నారువారు
వారిలో భాగహారిపై వారికృతి
మాపుకీర్తిని బొడెదు మనుజుడివు

౧౨

రాజుల విరహవర్ణనల్ వ్రాసివ్రాసి
తనివిదీరంగ ధనకాంక్షలను దగిల్చి
అయ్యవార్లకు ఝుంఝుటా మాడినారు
కర్షకుని నేటికన్నిటి కథలు వినరొ

౬

కడుపుమండించు నాసాదల్ కథలుచేసి
వ్రాయదలకొన్న చాలవు వత్సరాలె
కవివరా! సెలవుమఱల కలసికొందు
మనువకుము దీనురైతు సోదరుని మదిని

---

## శక్తిలేని జమీందారులు

శక్తిలేని జమీందారులు అనేసరికి పోట్లాడేటం దుకుగాని, పేటాడే టందుకుగాని ఇంగ్లీషుక్లబ్బులలో కూర్చుని స్లేటు తరబడి పేట్లు ఖాళీచేసేందుకు కాని శక్తిలేని జమీందారులని కాదు మా అభిప్రాయం. సంస్థానపు వ్యవహారాలను సక్యముగా చక్కబెట్టుకో లేకుండా అప్పులపాలయి, అవమానముల పాలయి సంస్థాన వ్యవహారాలను చక్కబెట్టుకొన శక్తిలేని జమీందారులనే మా ఉద్దేశము.

*　　*　　*

మదరాష్ట్రములో కానీయండి యితర రాష్ట్రములలో కానీయండి: కోర్టుఆఫ్‌వార్డ్సు చట్టము అంటూవొక చట్టమువుంది. ఆస్తివుండి మైనరు వుత్రులువుండి బాధ్యతగలవారు యెవరులేకుండా వుంటే మగదిక్కులేని ఆడవాళ్లువుంటే అటువంటివాళ్లకు రక్షణవంటూ యీయడము వారిని కాపాడడము అంటే అందులో అర్థమువుంది. అంతేగాని కోర్టుఆఫ్‌వార్డ్సు చట్టము క్రింద దుబారా జమీందారుకు వారి జమీలను రక్షించడము అంటే అదేమిన్యాయము.

పన్నులు చెల్లింపలేని కారణమున బంగాళములో పెద్దపెద్ద స్థిరాస్తులు వేలము వేయబడుతూ వున్నయి. అదేబెంగాళములో ప్రభుత్వానికి కట్టవలసిన కిస్తీ-జమీందారుయొక్క దుబారా కారణముగా కట్టకుండా వుంటే, జమీందారు చేలకొలది ధనాన్ని దుర్వినియోగముచేసి విన్యుక్త ఖర్చులను నిర్వర్తింపకుండా వుంటే అటువంటి జమీలను వేలము వేయకుండా కోర్టు ఆఫ్ వార్డ్సు చట్టము పేరిట రక్షించడము యేమాత్రము బాగాలేదని "అద్వాన్న" అంటూవుంది. న్యాయము కేది ఒకేతరహాగా వుంటుంది. గాని జమీందారుల పట్లనొక రూపములోను యితర ప్రజలవిషయములో మరొక రూపములోను వుండదు. అప్పులుపడిన యితర భూస్వాముల భూములు యెలాగు వేలమునకు పెట్టబడుతున్నవో అదేవిధముగా జమీందారుల జమీలుకూడా వేలము వేసి వసూలు చేయాలి. లేదా, జమీందారులకు యేవిధముగా ప్రభుత్వము రక్షణము యిస్తున్నదో అదే విధముగా యితరులకు కూడ ప్రభుత్వము రక్షణను యీయాలి. ఈవిషయమును యేమ న్నా ఆలోచన చేయుకోవచ్చును.

—ప్రజామిత్ర

## గ్రామముల అభివృద్ధికి మదరాసు స్కీము

గ్రామముల అభివృద్ధికి భారత ప్రభుత్వము వారు 1935-36 సంవత్సరమునకు కోటి రూపాయలు మంజూరుచేసిరి దీనిని వివిధ రాష్ట్రములకు పంచిరి. మద్రాసు రాష్ట్రమునకు 14 లక్షలు యివ్వబడినవి. ఈ మొత్తమును ఖర్చుపెట్టుటకు క్రిందివిధముగ మద్రాసు స్కీము తయారుచేయబడినది.

గ్రామమున నీటిసప్లయికి రు 5,50,000; గ్రామమున రోడ్లకు 4,50,000; గ్రామమున ఆరోగ్య సౌకర్యములకు 3,00,000; మలేరియా వ్యాధి రాకుండ ముందుగా తగుశ్రద్ధ వహించుటకు 50,000; జిల్లా అధికారులు చిన్న చిన్న పనులను చేయించుటకు 50,000; మొత్తము రు 14 లక్షలు.

గ్రామమున నీటిసప్లయి విషయమై జిల్లాబోర్డు శ్రద్ధవహించును. ప్రతిజిల్లాలోను మీ రైన న్ని తాలూకాలలో యీ పనులను చేయించెదరు. గ్రామమున రోడ్లను యేర్పాటుచేయుటకు జిల్లా బోర్డులకు 3 లక్ష. లొసంగెదరు. యూనియను పంచాయతీబోర్డుల పరిపాలనక్రింద లేని ప్రాంతములలోని రోడ్లవిషయమై వీరు శ్రద్ధవహించెదరు మిగతా 1½ లక్షను స్థానికసంస్థలు, మునిసిపలు కొన్సిలు ఏజన్సి ఇక్ స్పెక్టరుద్వారా యూనియన్ కాని పంచాయతీబోర్డుల పరిపాలనక్రింద లేని పాంత్రములలోని రోడ్ల అభివృద్ధికి వినియోగపరచెదరు. ఇంటికి స్థానిక ప్రభుత్వమువారు గ్రాంటు మంజూరు చేయుదురు.

గ్రామములోని ఆరోగ్య సౌకర్యముకు ప్రత్యేకించిన 3 లక్షలలో 2¾ లక్షలు పాకీదొడ్లను నిర్మించుటకు ఖర్చుపెట్టెదరు. మిగతా 25,000 పూనమల్లి హెల్తు యూనిట్ స్కీము ఆచరణ యోగ్యము చేయుటకు వ్యయపరచెదరు. ప్రతి జిల్లాలో నొక తాలూకాలోని 100 గ్రామములలో పాకీదొడ్లను నిర్మించెదరు. వారిజనులు నివసించు ప్రాంతమున అవసరమగు సౌకర్యములను చేకూర్చెదరు

---

### బంగారు యెగుమతి

7 తేదితో అంతమగు వారమున బొంబాయి నుండి యూరపు అమెరికాలకు రు 48,71,538 లు విలువగల బంగారము యెగుమతియైనది.

# భగవద్గీత బైబిలు కొరాను

విశ్వకోటి వెంకటకృష్ణశర్మ.

(8 వ తరువాయి ప్రకటింపబడు.)

6 వ అధ్యాయములో 6 వ శ్లోకములో శ్రీకృష్ణభగవానులు "అజోపి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరోపిసన్, ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా" అనిసెలవిచ్చియున్నారు. అనగా "నేనుపుట్టుక లేనివాడనైనను, నాశనరహితుడనైనను, భూతములకు ప్రభుడనైనను, ప్రకృతినివశము చేసికొని, నాస్వేచ్ఛవలన పుట్టుచున్నాను" అని తెలిపియున్నారు. దీనివలన భగవంతునికి రూపనామక్రియలు—లేవనిస్పష్టముగుచున్నవి. అద్వైతులకిది సమ్మతమే. అయినను సాధుసంరక్షణార్థము, దుష్టశిక్షణము, చేయుటకై నేరూపముకు ధరించుచున్నట్లు పలికెను. జీవులపుట్టుకలు కర్మబద్ధములనియు, భగవంతుని అవతారము స్వేచ్ఛాయుక్తమనియు, యూహించవలయును. అవతారములలో కృష్ణావతారమే 'తానుభగవంతుడని' స్పష్టముగా తెలియజేసినట్లు కన్పడుచున్నది. తక్కిన యవతారముల శ్రేష్ఠత్వముగూడ, వారొనర్చినపనులచే గమనింపవచ్చును కొన్నియవతారములయందు, దుర్మార్గులను వధించుటగలదు. కొన్నియవతారముల యందు దుర్మార్గులలో గలదుష్టత్వమను తమోగుణమును, ఖండించి, వారిని సత్వగుణప్రధానులుగా చేసినట్లు కన్పడును. సాధారణంగా ప్రజలలో నెక్కువ తేజస్సుగాని, ఎక్కువబలముగాని, ఎక్కువసత్వగుణముగాని, ఎవరియందు కన్పడునో, వారినే, తక్కినవారందఱు, నవతారపురుషులందురు. వారినె యితరమతములలో "ప్రవక్తలనియు, తేజశ్మాలురనియు" పిల్తురుగాని భగవదవతారములుగ భావించరు భగవంతునికి రూపమున్నట్లయినను వారిలో కొందఱంగీకరింపరు. ఇట్టియవతారము లెప్పటికప్పుడే తఱచు వచ్చుచుండునని అన్నిగ్రంథములు నుద్ఘోషించుచుండును- ఖురానులో చూడుడు. 6 వ భాగము, 4వ అధ్యాయము 23వ, విషయము, 163 చరణములో "నోవాకును, ఆతరువాత వచ్చినవారికిని, సందేశము లెట్లు పంపించితిమో, అట్లనిద్వారా కూడ సందేశమిచ్చితిమి. అబ్రహాము, ఇస్మాయిల్, ఈసక్, జాకబ్, యేసుక్రీస్తు, జోనా, ఆరన్, సోలోమన్, దేవిడ్, వీరికిని పవిత్రగ్రంథము (సువార్త) లిచ్చితిమి." ఇట్లుచెప్పిన ప్రపంచమునకును. అన్నిమతములవారికిని సంబంధించినట్లు 164 వ చరణములో- "నీకుచెప్పిన వారియందలిద్వారాగాక నీకు తెలియచేయుబడని ఇంకను అనేక ప్రవక్తలను పంపియున్నాము" అనిచెప్పెను. దీనివలన ఇతర అవతారములనుగూడ ఖురానుగ్రహించినట్లే యున్నదెను. ఇది స్వాభావికము నుతర్కముననుసరించియు, మానవునిబుద్ధికిని తగినసమాధానముగా నున్నది. ఇట్లున్నను మరియునుచక్కగా గ్రహింపని మన సోదరులలో కొందఱు ఇతరప్రవక్తల నొప్పుకొనకుండుటయేగాక, ఇకముందు ప్రవక్తలే యుండరని చెప్పుదురు. మన మహమ్మదీయసోదరులు, మహమ్మదు వారే కడపటి ప్రవక్తయని విశ్వసింతురు. ఒకప్రవక్త వచ్చినతరువాత దేశములో తమోగుణము హెచ్చక ప్రజలందఱు సత్వగుణప్రధానులైయున్నచో ప్రవక్తల అవసరమేపుడను. కాని మానవప్రకృతికి సహజగుణమైయున్నది. ఖురానులోనే 8 వ భాగము, 6 వ అధ్యాయము, 15 వ విషయము, 125 వ చరణములో ఇంకను స్పష్టముచేయబడినట్లున్నది చూడుడు. "ప్రతిజాతియునొక ప్రవక్తను కలిగియేయున్నది. ఆప్రవక్తయే ఆయాజాతులయందలి వైషమ్యములడంచి న్యాయమును స్థాపించును" ఇదియెంతసబబుగాయున్నదో గమనించుడు. కావున ప్రతిమత గ్రంథమును అవతారపురుషులనిగాని, ఆయాకాలపుబుద్ధిమంతులను పేర్కొనును. ఇపుడు గాంధీ అవతారమని విశ్వసించు వారెందరు లేరు? మరల యేసుక్రీస్తువచ్చునని విశ్వసించువారెందరు లేరు? మనము గ్రహించవలసినదేమన, ఆయాపురుషులలోగల 'జ్యోతి' ఒక్కటియే! అనేక వేషములుదాల్చి, అనేకదేశములలో వ్యవహరించుచున్నదని తెలిసికొనుటయే. తెలిసికొని అందరియందు గౌరవముంచి, వారివారి యనుష్ఠానములలోగల గొప్పదనముగ్రహించి ప్రతిపదార్థమును వారిరూపముగా భావించి ఆనందించవలయును. ఇందువలననే సర్వసమానత్వము గలుగును. ద్వేషమునశించును. ద్వేషమునశించినవెంటనే ముక్తియేగద.


## ఇటలీ గుఱ్ఱముల పేర్లు.

గుఱ్ఱములకు, ఇతర జంతువులకు క్రీస్తు, ఇంగ్లండుకు సంబంధించిన పేర్లుపెట్టు ఆచారము ఇటలీసైనికులలో వ్యాపించుచున్నది అందుచే విదేశములకు సంబంధించినపేర్లు పెట్టకూడదనియు అన్నిజంతువులకు ఇటలీకి సంబంధించిన పేర్లనే పెట్టవలయుననియు ఇటలీ ప్రభుత్వము వారొక యుత్తర్వును ప్రకటించిరి.

## తిరుపతికి రైలు

తిరుపతి కొండమీదికి రైలువేయుటను గూర్చి ఆలోచింపబడు చున్నది. రు 76 వేలు అవ్వు అగునని తెలియుచున్నది.


## 1935 ఫోర్డు V. 8 కారులు ట్రక్కులు.



నవీన పద్ధతులతో అమర్చబడి, తక్కువ ఖర్చుతో పరుగెత్తు ఫోర్డు V. 8. మోటారు కారులనుకొని లాభము పొందుడు.

నెల్లూరు ఏజెంట్లు:—ఎ. రాఘవయ్య అండ్ సన్స్,
ట్రంకు రోడ్డు, నెల్లూరు.

ఆంధ్రదేశమందు నాడీపరీక్షయందు ప్రఖ్యాతియు, స్వర్ణపతక బహుమానములను బడసిన

## డాక్టర్. సి. ఎ. కె. చార్యగారి



ధాతుబల:—ఇంద్రియ పటుత్వమును, మంచి ఉత్సాహశక్తిని కలిగించును.
6 ఔన్సుల సీసా రు 1—8—0.

తాపగళ:— సర్వ జ్వరములను త్వరలో కుదుర్చుటయందు అమూల్యమైనది. (రిజిష్టర్డు)
80 మాత్రలుసీసా రు 1—4—0.

శూల గజకేసరి:—దీర్ఘములగు కడుపునొప్పి వ్యాధులచే కృశించువారలకు త్వరలో ఆరోగ్యమును చేకూర్చునది. (రిజిస్టర్డు)
80 మాత్రల సీసా రు 2—12—0

ది. తిరుమల ఆయుర్వేదిక్ ఫార్మసి,
చిలకపాడు, ముద్దులూరుపోస్టు, గుంటూరుజిల్లా.

## నేషనల్ ఇండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

ఈ కంపెనీవారి "ఆటోమాటిక్ ప్రొటెక్షన్" సిస్టము వలన లాప్సైపోబడిన అనేక పాలసీలవలన లాభమును భీమాచేసిన పార్టీగాని లేక అతని కుటుంబస్థులుగాని పొందియున్నారు.

లాప్సుఅయిన పాలసీలలో 1934 లో చెల్లించిన మరణ క్లెయిములు
(ఆటోమాటిక్ పద్ధతివలన రక్షించబడినవి)

| పాలసీ నెంబరు. | భీమాచేయబడిన పార్టీ. | అడ్రసు | మరణించిన తేది. | ప్రీమియం చెల్లించుట నిల్పిన తేది |
|---|---|---|---|---|
| 16932 W | సీతారామ గణేష్ అరల్కర్ | పోర్టుమెన్ పోస్టాఫీసు, మాపరగోవా | 22-4-31 | 30-3-30. |
| 4897 | టి. ఎ. అర్జునరాజే | రాజపాలయం రామ్నాడు జిల్లా | 28-1-33 | 18-7-29. |
| 10555M.E. | యం. ఎ. దుర్‌టాన్ కట్ | టీపరు, కొత్త ఇంగ్లీషుబడి ఆక్రాజిల్లా రత్నగిరి. | 13-9-33 | 15-3-31 |
| 624 M.E. | వి. సమాచార్ | దేవాంగపేట ఆయిల్ మిల్లు కోయంబత్తూరు | 29-1-34 | 14-1-31 |
| 5632 W.L. | యు.వి వాష్టీమోడి | శాక్ బిల్డింగు, గోవాలియాటాంకు, బొంబే నెం. 1. | 14-3-34 | 14-1-32 |

1011 సుల్తానుబజారు, హైదరాబాదు.
టి. వి. రాఘవయ్య, సెక్రెటరి.

మద్రాసు రాజధాని (స్వదేశీ సంస్థానములుచేరి)
384, తంబుశెట్టివీధి, పోస్టుబాక్సు నెం 150, మద్రాసు.

## గుంటూరు జిల్లాలో అదనపు పన్నులు

1936 సం॥ జనవరినుండి మద్రాసు ప్రభుత్వము గుంటూరు జిల్లానుండి మాగాణి భూములమీద రూపాయి 1 కి 0—3—0 లున్నూ, మాగాణి భూములలోని మెట్టుకు రు 1 కి 0—3—0 లున్ను మెట్టు తాలూకాలలోని భూమికి రు 1 కి 0—2—0 చొప్పున అదనముగా శిస్తు వసూలు చేయబోవుచున్నది. 30 సంవత్సరముల కొకసారి రీసెట్లుమెంటు జరుపుచు నుండు. రైతుల ఆర్థిక స్థితినిబట్టి రిపోర్టు సమర్పించి మనరైతు ఆర్థిక యిబ్బందులను గ్రిందటి 6 సంవత్సరముల నుండి వ్యవసాయోత్పత్తుల మాంద్యమును గుర్తించక కరువు కాటకములను పాటించక ఋణబాధలచే నైతే నేమి వర్షములు లేమిచే నైతేనేమి ధరలు తగ్గుటచే నైతేనేమి రైతులకు కల్గుచున్న సాధక బాధకములను లెక్కచేయక ఇట్టి దుర్భరమగు ప్రపంచార్థిక దుస్థితి యందు ఈ అదనపుపన్నులను వేయబూనుట అధర్మము అక్రమము అన్యాయము.

గ్రిందటి రెండు సంవత్సరములలో నైతాం బోర్డువలన కల్గిన రిమిషన్ విషయముగూడ మరచిపోయి రైతుయొక్క దుస్థితి నానాటికి హెచ్చుచుండు యంతర్గతములో మన ప్రభుత్వం యొక్క రీసెటిల్ మెంటు మరింత ఆశ్చర్యకరము.

రైతు సోదరులారా! వెంటనే గ్రామ రైతు సంఘములను స్థాపించుడు. మీ రైతు సంఘముద్వారా యీ అన్యాయపు రీసెటిల్ మెంటు పట్ల మీ అసమ్మతిని తెలుపుడు. సంఘశక్తిని సమకూర్చి అనుభవించుచున్న ఆర్థిక దుస్థితిని మరింత అదనపు పన్నులను అమలులోనికి రాకుండ చేయు ప్రయత్నములను శ్రీఘ్రకాలములో కొనసాగించుడు.

జనవరి శిస్తు వసూలు యింక మూడుమాసములలో రానున్నది. ఈలోపల అదనపు పన్నులపట్ల మీ అసమ్మతిని సభలద్వారా సంఘములద్వారా తెలుప ప్రార్థన.

నన్నపనేని వెంకటసుబ్బయ్య,
కార్యదర్శి,
గుంటూరుజిల్లా రైతు సంఘము.

## భూమిశిస్తు ముజరాకోరినందుకు జమీన్ రైతు నాయకుల అరెస్టు

కొత్తపల్లి సంస్థానంలో సెంట్రల్ జమీందారీ రైతు సంఘో జిల్లాలో కూడి భూమిశిస్తులో 100 కి 50 వంతులు ముజరా యొసంగవలెననియు, కమిస్ట్రి నిరోధకవర్గము పద్ధతిపై ఆధారపడు శాసనసభను ఏర్పాటు చేయవలెననియు 7 తేదీన తీర్మానించిరనియూ, రీలు ఉపాధ్యక్షుడు సరదారు భూపసింగు, కార్యదర్శి సర్దారు దలిప్ సింగు, సర్దారు రాంసింగు ఆజీతుగార్లను సభానంతరము సంస్థాన పోలీసువారు అరెస్టుచేసిరనియు తెలియుచున్నది.


"ప్రకటన"

నెల్లూరు పర్మనెంటు ఫండు (లిమిటెడ్) నెల్లూరు


ఒక సంవత్సర పరిమితిగల ఫిక్సెడు డిపాజిట్లు ఫండు చందాదారుల వద్ద నుంచి సం 1 కి రు. 100 1 కి రు. 3—8—0 లు వడ్డీవంతున డిపాజిట్లు తీసుకొనబడును.

బి. ఆదిశేషయ్య,
కార్యదర్శి.



నమ్మకమైన నగల వర్తకులు

గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు,
చిన్నబజారు, నెల్లూరు.



బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగ నున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల రత్నములతో నగలు తయారు చేసియివ్వబడును.





# The New Talkie Picture Palace, Nellore.




6-45 Two Shows 9-45

Tuesday 17th September 1935,

THE EIGHTH WONDER OF THE WORLD

100 Per Cent Action Talkie!
100 PER CENT ENTERTAINMENT !!

The Ape as big as a Battle ship who ruled before Men IS LOOSE in our world to-day!

It Starts with a gallop and Ends with a Smash—
Do not miss this mile a minute drama of thrills—

While a City Shrieks in Terror an ape like monster from the prehistoric — world strangely stirred by Woman's beauty rushes over streets & roof tops......wrecking autos breaking walls

## KING-KONG

Out-leaping the modest imaginings!
Out-thrilling the wildest thrills!!

**17.9.35** మంగళవారము 6—45 దినమునకు రెండాటలు 9—45.

ది న్యూ టాకీ పిక్చర్ పాలెస్, నెల్లూరు.

ఆర్. కె. వో. పిక్చర్, కింగ్ - కాంగ్ యను అద్భుతఫిలిము ప్రదర్శింపబడును.

ఊరంతపాము! కొండంతకోతి!! ఆకాశమంతపక్షి!!!
యీఫిలుములోతప్ప యితరఫిలిములలో చూడబోరు.


Printer, Publisher, and Editor—N. Venkatrama Naidu – ZaminRyot Press, Gandhi Chowk, Nellore.